ఎంతవమానం. తన కెరీర్‌లోనే మాయని మచ్చ మిగులుతుంది. ఇంతవరకెప్పుడూ ఇలా జరగలా. కరెక్టు టయానికి హాజరయ్యేవాడు. ఈ ఫుట్‌బోర్డుగాళ్ళ వలన తొలిసారిగా ఓడిపోతున్నాడు తను. వీళ్ళ సొత్తేదో పోయినట్లు స్టేజ్ దగ్గరకు రాగానే రైట్ అంటారు వెధవలు.

ఇలా అనుకుంటుండగానే బస్సు రావడం. బస్సు చోదకోత్తముడు ధర్మరాజులాంటి వాడవటం— ఎలాగైతేనేం బస్సు ఆగింది. రాజు ఎక్కాడు. ఫుట్‌బోర్డు మీదే నిలబడి టిక్కెట్ కొన్నాడు. వాచ్ చూసుకున్నాడు. ఇంకా పదినిముషాలు టైముంది.

సార్ కొంచెం లోపలికెళ్ళండి. పక్క స్టేజీలో ఇంకా ఎక్కేవాళ్ళుంటారు గదా'' కండక్టర్ రిక్వెస్ట్ చేసుకున్నాడు. కండక్టర్ కేసి రాజు భయంకరంగా చూసాడు. ఆ చూపు ఏ మర్డరో, మానభంగమో చేసిన వాడ్ని చూపినట్టుగా వుంది. పక్కస్టేజీలో ఎవరో బస్సు ఆపారు. అది గమనించి రైట్ అని బిగ్గరగా అరిచాడు అంతకుముందు కొద్దిసేపటివరకు ఫుట్‌పాత్‌గాళ్ళను చెడామడా తిట్టుకున్న మన రాజా.

అంతేమరి తన దాకావస్తే గానీ తెలియదు కదా. ఫుట్‌బోర్డు మహాత్యమే అటువంటిది. రాజుగారు కేకకు బెంబేలు పడిపోయి బస్సును ఆపకుండా అతివేగంగా పోనిచ్చాడు డ్రైవర్. మరోసారి వాచ్ చూసుకున్నాడు రాజా.

''హమ్మయ్య ఇంకేం ఫర్వాలేదు. పిక్చర్ ఇంకా బిగిన్ అయుండదు. తను అనవసరంగా బెంబేలు పడిపోయాడు. తన అభిమాన సినిమా నటుడి సినిమా మరి. ఇంతవరకూ ఏ రోజూ తన అభిమాన నటుడి సినిమా మొదటి రోజు చూడడంలో విఫలం కాలేదు రాజా.

*

ఉసూరుమంటూ ముఖం వేలాడేసుకుని ఇంటికి వచ్చాడు సీతాపతి.

ఆశ్చర్యం.

ప్రతిరోజూ అతను ఆఫీసునుంచి తిరిగి వచ్చేసరికి జిడ్డుకారే మొహంతో పెరటిగోడ కతుక్కుపోయి వెనకింటి వెంకాయమ్మతో లోకాభిరామాయణాన్ని చర్చించే అతని శ్రీమతి ఈ రోజుశుభ్రంగా స్నానంచేసి మంచిచీర కట్టుకుని అతని రాకకోసమే ఎదురుచూస్తున్న దానిలా గుమ్మంలోనే నిలబడివుంది చిరునవ్వులు చిందిస్తూ.

అది చూసిన సీతాపతి ఆశ్చర్యంతో నోరు తెరిచేసాడు. సందేహంలేదు. కలకాదు నిజమే అని నిర్ధారణ చేసుకున్నాక చూపులతోనే ఆమెను చుట్టేసి నవ్వులతోనే నమిలి మింగేసి ఆ తరువాత చేతిలో ఉన్న పూలపొట్లాన్ని ఆమెకందించాడు. అవేవో గగన కుసుమాలన్నంత ఘనంగా సంబరపడిపోతూ.

అంతకన్నా అపురూపంగా వాటిని అందుకున్న సీత ఘుమఘుమలాడే ఆ సుమసౌరభాన్ని ఒక్కసారి గుండెలనిండా పీల్చి ఆ తరువాత కురులలో తురుముకుని కృతజ్ఞతగా ఓ చిలిపిచూపుని అతని మీదకు విసిరి వయ్యారంగా నడుస్తూ వంటింట్లోకి వెళ్ళి మరింత ఘుమఘుమలాడే మసాలా పకోడీని ప్లేటునిండా పెట్టుకొచ్చి అతనికిచ్చింది.

వాటిని చూసిన సీతాపతికి మతిపోయినంత పనైంది. అవదూ మరి గొంతు పగిలిపోయేలా అరిచినా గోడ దగ్గర్నుంచి కదలివచ్చి గుక్కెడు కాఫీ నీళ్ళివ్వని శ్రీమతి అడక్కుండానే అత్యంత ప్రియమైన పిండివంటను చేసి ఆప్యాయంగా అందిస్తూంటేనూ.

ఇంక ఆలస్యం చెయ్యలేదు సీతాపతి. దొరికిందే సందు. దక్కిందే పందు అని ప్లేటులోని పకోడీలన్నింటినీ వరుసబెట్టి లాగించేసాడు.

అతనువాటిని తినటం పూర్తి చేసేసరికి కమ్మని వాసనతో అవిర్లు కక్కుతున్న చిక్కని కాఫీని చక్కని కప్పులో పోసిచ్చింది సీత.

ఈసారి తనని తాను నమ్మలేక పోయాడు సీతాపతి. అసలు నేను వచ్చింది నా ఇంటికేనా లేక ఇంకెవరింటికైనా వచ్చానా అని అనుమానపడి ఎందుకైనా మంచిదని ఒక్కసారి ఇంటినంతా పరికించి చూసాడు పిచ్చిపిచ్చిగా.

అతని పిచ్చిచూపుల్ని పసిగట్టిన సీత పకపకా నవ్వేసింది. ఏమిటండి మరీ అలా చూస్తున్నారు అంటూ.

ఆమె నవ్వుతో తెలివి తెచ్చుకున్న సీతాపతి ఒక్క గుక్కలో కాఫీ తాగేసి ఒక్క గెంతుతో బాత్‌రూమ్‌లోకి పరుగెట్టాడు .

అతను స్నానం చేసి లుంగీ కట్టుకుని తల దువ్వుకుని వచ్చేసరికి వేడివేడిగా భోజనం వడ్డించింది సీత ఎంతో ప్రేమగా.

అంతే సీతాపతి ఒక్కసారిగా దబ్బుమని కిందపడ్డాడు. పడక ఏం చేస్తాడు.

పొద్దున్నొండిన అన్నం, మిగిలిపోయిన కూరతో సాయంత్రపు భోజనాన్ని

---

# అదీ సంగతి


మంతెన విజయలక్ష్మి
కేరాఫ్ జి.బాపిరాజు,
బ్లాకు నెం.38, అజిత్‌సింగ్‌నగర్,
విజయవాడ – 520 015.


సరిపెట్టేసి తనో గొప్ప పొదుపరి ననుకుని పొంగిపోయే భార్యామణి వద్దనక్కూడా వళ్లొంచక టిఫిని తినిపించే సహధర్మచారిణి వున్నట్టుండి నాలుగురకాల కూరలతో విస్తరి (స్టీలుదేలెండి) నిండా వడ్డించి ప్రేమతో పిలిచి మరీ మరీ పెడుతుంటేను.

పూర్తిగా తనకు విరుద్ధమైన భార్య మనస్తత్వాన్ని మార్చలేక ఆమె నోటి దురుసుతనాన్ని, నిర్లక్ష్య వైఖరిని భరించలేక సెకండ్ సెటప్ (సవ్యాసం)లో సెటిలవుదామనుకుని ఈల వేసుకుంటూ ఇంటికి వచ్చిన సీతాపతి ఒక్కసారిగా భార్య ప్రవర్తనలో వచ్చిన మార్పును చూసి పిచ్చివాడిలా జుట్టు పీక్కున్నాడు.

ఆమెలో వచ్చిన మార్పుకి కారణమేమిటో ఎంత ఆలోచించినా అర్థంకాక వెర్రంతా బాదుకున్నాడు. కొంపదీసి నా ప్లానునిగాని పసిగట్టేసిందా అదేగనక నిజమైతే కాశీకి కొన్న టిక్కెట్ గతేం కానూ అని భోరుమన్నాడు. అతని అవస్థను చూసీ చూసీ విసిగబడి నవ్వీ నవ్వీ ఆ తరువాత అసలు విషయాన్ని టీకిస్గా చెప్పింది సీత. తనలోని ఈ మార్పునకు అసలు కారణం ఆంధ్రభూమిలో ప్రచురింపబడిన సాకీ మైడియర్ సీరియల్ అని.

*

---

## క్షాబోయే కథకులకు కాసిని చిట్కాలు

మైనంపాటి భాస్కర్

* ఒక్కోసారి మనం ఊహించుకున్న కథ అంతా కేవలం బేస్‌గా మారిపోయి, అప్పటికప్పుడు అద్భుతమైన మార్పులు తట్టడం దాదాపు కొత్తకథ ఫార్మ్ అయిపోవడం కూడా జరుగుతూనే వుంటుంది. దీన్నే 'ఫ్లో' అంటారు. రాస్తున్నప్పుడు కలిగే భావావేశం అన్నమాట.

* కథని పది పంక్తుల్లో మీరు మూడు నాలుగుసార్లు తిరగ రాస్తున్నప్పుడే మీ 'ఫ్లో' అందుకుని, మంచి మలుపులు స్ఫురించవచ్చు.

* ఆ విధంగా ఊహలోనే సగం రచన పూర్తవుతుంది.

* తర్వాత క్లుప్తంగా కథని కొన్నిసార్లు తిరగరాసుకుని తగిన మార్పులూ, చేర్పులూ చేయడంతో స్పష్టత వస్తుంది.

మరికొన్ని వచ్చేవారం